# ఇదిగో నేను త్వరగా వచ్చుచున్నాను

ఇదిగో నేను త్వరగా వచ్చుచున్నాను - ప్రకటన 22: 7

## 1.ఎప్పుడు?

మీరనుకొనని గడియలో మనుష్యకుమారుడు వచ్చును గనుకనే మీరును సిద్ధముగా ఉండుడి. మత్తయి 24:44;

## 2.ఎందుకు?

నా తండ్రి యింట అనేక నివాసములు కలవు, లేనియెడల మీతో చెప్పుదును; మీకు స్థలము సిద్ధపరచ వెళ్లుచున్నాను. నేను వెళ్లి మీకు స్థలము సిద్ధపరచినయెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నాయొద్ద నుండుటకు మిమ్మును తీసికొని పోవుదును. యోహాను 14:2,3; భూమిమీద బానే వుంది కదా? అక్కడకి తీసుకుపోవడం ఎందుకు? నోవహు కాలంలో నీటితో లోకం నాశనం చేయబడింది. ఇప్పుడైతే భూమి అగ్నితో కాల్చివేయబడుతుంది. 2 పేతురు 3:6,7;

## 3.సంఘము ఎత్తబడుట మరియు క్రీస్తు రెండవ రాకడ ఒక్కటేనా?

కాదు....సంఘము ఎత్తబడుట అనేది రెండవ రాకడలోని మొదటి మెట్టు. దీనినే రహస్య రాకడ అంటారు. రహస్య రాకడలో ప్రభువు మధ్యాకాశం లోనికి వస్తారు. భూమి మీదకి కాదు. యేసు క్రీస్తు రెండవ రాకడలో, రెండవ మెట్టు

బహిరంగ రాకడ అనగా ప్రభువు భూమిమీద పాదంమోపే సమయం. రహస్య రాకడకు, బహిరంగ రాకడకుమధ్య వ్యవధి ఎంత?ఏడు సంవత్సరములు ; ఆర్భాటముతోను, ప్రధానదూతశబ్దముతోను, దేవుని బూరతోను పరలోకమునుండి ప్రభువు దిగివచ్చును; క్రీస్తునందుండి మృతులైన వారు మొదట లేతురు. ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితోకూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘములమీద కొనిపోబడుదుము. కాగా మనము సదాకాలము ప్రభువుతో కూడ ఉందుము. 1 థెస్స 4:16,17

## 4.దేవుని బూర ఊదినప్పుడు సంభవింప బోయే సంభవాలేమిటి?

- పరిశుద్ధాత్ముడు ఎత్తబడతాడు.
- ప్రభునందు మృతులైన మృతులు మొదట లేస్తారు.
- సజీవులైన పరిశుద్ధులు ఎత్తబడతారు,ఇదంతా కనురెప్ప పాటులో జరిగిపోతుంది.1కొరింథీ 15:52

Source Passtor Abhishek

## 5.ఎత్తబడిన సంఘము మధ్యాకాశంలో ఎంతకాలముంటుంది?

ఏడు సంవత్సరాలు........అంటే, ఎత్తబడిన సంఘానికి ఏడేండ్లు విందు. భూమి మీద విడువబడిన సంఘానికి ఏడేండ్లు శ్రమకాలం.

ప్రియ విశ్వాసి! కృపాకాలం ముగించబడబోతుంది. దేవుని రాకడ ఆసన్నమౌతుంది. ప్రభువు రాకడకై నీవు సిద్ధమేనా? సరిచేసుకుందాం! ప్రభవు రాకడకై సిద్ధపడదాం! అట్టి కృప, ధన్యత దేవుడు మనకు అనుగ్రహించును గాక